




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 12 సంచిక : 317 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 19 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :317 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 19 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ముందు ఎన్సీపీ విలీనం.. తర్వాత ఎన్డీయేలోకి.. మహారాష్ట్రలో బీజేపీ మాస్టర్ ప్లాన్!

- ఎన్సీపీ విలీనంపై జోరుగా చర్చలు
- ముందు విలీనం.. తర్వాత ఎన్డీయే ఫార్ములా
- 15 రోజుల్లో తుది ప్రకటనకు అవకాశం
- విలీనం లేకపోతే ప్రత్యేకంగానే ఎన్డీయేలో చేరే ఛాన్స్
- అధ్యక్ష పదవిపై సునేత్రా పవార్ పట్టు



పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) ఎన్డీయేలో చేరే అవకాశాలపై చర్చలు జరుగుతున్న వేళ.. ముందుగా ఎన్సీపీ రెండు వర్గాలు విలీనం కావాలనే

- మిగతా 2లో

## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

- ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామన్న కోమటిరెడ్డి
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని వ్యాఖ్య
- పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న

- మిగతా 2లో




# 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

- రాష్ట్రవ్యాప్తంగా రూ.15,274 కోట్ల పట్టణాభివృద్ధి పనులకు గుడివాడ నుంచి శ్రీకారం
- బూతులు తిట్టిన వారి నోళ్లను ప్రజలు తమ ఓట్లతో కడిగేశారన్న చంద్రబాబు
- అక్టోబర్ 2 నాటికి ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులను సహించేది లేదని హెచ్చరిక
- ఈ నెల 22 నుంచి "తల్లికి వందనం" కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ



పెన్ పవర్ డెస్క్:పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బూతులు తిట్టిన వారి నోళ్లను ప్రజలు తమ ఓట్లతో కడిగేశారని ఘాటుగా వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా గుడివాడలో శనివారం జరిగిన 18వ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రాన్ని కాలుష్య రహిత, చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

స్వచ్ఛ రాజకీయాల కోసమే ఎన్టీఆర్ పార్టీ స్థాపన దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలిచిన గుడివాడ నుంచే స్వచ్ఛ రాజకీయాలకు పునాది పడిందని చంద్రబాబు గుర్తుచేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, తెలుగువారి ఆత్మగౌరవం అనే లక్ష్యాలతోనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. గతంలో ఉన్న స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధి, సంక్షేమానికి ఆయన శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి, సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం కాదని, పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని కాపాడటమే అసలు లక్ష్యమని వివరించారు.

- మిగతా 2లో




## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- జీఎంఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ తొలిదశ వ్యయం రూ. 4,592 కోట్లు
- తొలిదశలో ఏటా 63 లక్షల మంది ప్రయాణికులకు సేవలు

- మిగతా 2లో



## ధర్మేంద్ర ప్రధాన్ కాదు.. మోడీ రాజీనామా చేయాలి

### కాక్రోచ్ పార్టీ కొత్త డిమాండ్

పెన్ పవర్ డెస్క్: నీట్ పేపర్ లీక్, విద్యా వ్యవస్థలోని అక్రమాలకు నిరసనగా ప్రముఖ పర్యావరణ, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై కాక్రోచ్ జనతా పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష భగ్నం చేసినా మా ఉద్యమం ఆగదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. సోనమ్ స్థానంలో మేం ఇక్కడే ఉంటాం.. ఇక్కడే మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ముందుగా చెప్పినట్లే జులై 20న తలపెట్టిన చలో పార్లమెంట్

- మిగతా 2లో

## గోదావరిలో గల్లంతైన ఐదుగురూ మృతి.. చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

- పోలవరం జిల్లా ఎటపాక మండలంలో విషాదకర ఘటన
- గోదావరిన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన గిరిజనులు
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు
- ఈ ఉదంతం కలచివేసిందన్న పవన్



పెన్ పవర్ డెస్క్:పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు

- మిగతా 2లో

## మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ

- గుంటూరులో మహిళపై టీడీపీ నేత దాడి ఘటనపై జగన్ ఆగ్రహం
- బుధవారం ఘటన జరిగితే మూడు రోజులు కప్పిపుచ్చారని ఆరోపణ
- ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని తీవ్ర విమర్శలు
- ఇదేనా సుపరిపాలన, మహిళా భద్రత అంటూ సర్కారుకు ప్రశ్నలు
- మహిళల ఆగ్రహం ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:గుంటూరులో ఒక మహిళను వివస్త్రను చేసి, టీడీపీ నాయకుడు దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ అని, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ ఎంత ఘోరంగా

- మిగతా 2లో

## హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్..

- గతంలో పవన్ భుజానికి గాయం
- ఇటీవల ముంబైలో విజయవంతంగా శస్త్రచికిత్స
- కొన్ని రోజుల కిందటే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి
- హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైనం
- పవనన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన లోకేశ్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం పరామర్శించారు. ఇటీవల ముంబ యిలో భుజానికి శస్త్రచికిత్స చేయిం చుకుని

- మిగతా 2లో

## బహదూర్‌గూడలో మళ్లీ ఉద్రిక్తత.. పోలీసులపై కారం చల్లిన రైతులు

- బహదూర్‌గూడలో భూసేకరణపై ఘర్షణ
- పోలీసులపై కారం చల్లి దాడి చేసిన రైతులు
- కానిస్టేబుళ్లు సహా పలువు పోలీసులకు గాయాలు
- 600 ఎకరాల భూముల స్వాధీనానికి వ్యతిరేకత
- ఐదు రోజులుగా రైతుల ఆందోళన కొనసాగింపు



పెన్ పవర్ డెస్క్:రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం భూసేకరణ వ్యవహారం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. భూములు స్వాధీనం చేసుకునేందుకు అధికారులు వెళ్లగా రైతులు అడ్డుకోవడంతో

- మిగతా 2లో

## గోదావరిలో ఐదుగురు గిరిజన మహిళలు గల్లంతు: ముగ్గురి మృతదేహాలు లభ్యం



పెన్ పవర్ డెస్క్:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం దగ్గర గోదావరి నదిలో ఘోర ప్రమాదం జరిగింది. చేపలు పట్టడానికి వెళ్లిన ఐదుగురు గిరిజన మహిళలు నదిలో మునిగిపోయారు. నదిలో చేపలు పడుతున్న సమయంలో, నీళ్ల లోతుగా ఉన్న వైపు వెళ్లడం వల్లే వీరంతా కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది.

- మిగతా 2లో

# భారత అంతరిక్ష చరిత్రలో నవశకం.. తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగం సక్సెస్

'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ రాకను సూచిస్తుంది. తొలుత ఒక అంతర్గత సాంకేతిక సమస్య కారణంగా కొద్దిసేపు నిలిపివేసినా, ఆ తర్వాత రాకెట్ ప్రణాళిక ప్రకారమే నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది. రాకెట్‌కు సంబంధించిన నాలుగు దశలు అనుకున్నట్టుగానే పనిచేయడమే కాకుండా ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రక్రియ కూడా తొలి ప్రయత్నంలోనే విజయవంతమైంది. ఈ చారిత్రక విజయం స్కైరూట్ బృందంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**'విక్రమ్-1' ప్రత్యేకతలు**

దాదాపు ఏడు అంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ మెటీరియల్‌తో నిర్మించారు. ఇది 350 కిలోల బరువున్న పేలోడ్లను భూమికి సమీపంలోని కక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లోకి మోసుకెళ్లగలదు. ఈ రాకెట్‌లో ఉపయోగించిన ప్రొపల్షన్ సిస్టమ్స్, అధునాతన 3డి-ప్రింటెడ్ ఇంజన్లు, హై-పెర్ఫార్మెన్స్ సాలిడ్ రాకెట్ మోటార్లు వంటి కీలక భాగాలన్నింటినీ స్కైరూట్ సంస్థే స్వయంగా అభివృద్ధి చేసింది.

ఈ తొలి ప్రయోగంలో గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్‌కు చెందిన 'స్కోప్' ప్రయోగాన్ని కూడా పంపించారు. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కూడా అంతరిక్షంలోకి పంపారు. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వదస్తూరితో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాములు, స్కైరూట్ ఉద్యోగులు, పెట్టుబడిదారులు రాసిన సందేశాలు ఉన్నాయి. ఈ విజయం కేవలం రాకెట్ పనితీరును నిర్ధారించడానికే పరిమితం కాదు. అంతరిక్ష రంగంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలకు కూడా తలుపులు తెరుస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఒక పెద్ద విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన కీలకమైన ఇంజినీరింగ్ డేటా, భవిష్యత్తులో విక్రమ్ సిరీస్ రాకెట్లను మరింత మెరుగుపరచడానికి, క్రమం తప్పకుండా వాణిజ్య ప్రయోగాలు చేపట్టడానికి స్కైరూట్‌కు సహాయపడుతుంది.

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలైన పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో స్కైరూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యంగా వారు ఈ సంస్థను ప్రారంభించారు.

2022లో 'విక్రమ్-ఎస్' అనే సబ్-ఆర్బిటాల్ రాకెట్‌ను ప్రయోగించి, అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపిన తొలి భారతీయ ప్రైవేట్ సంస్థగా స్కైరూట్ ఇప్పటికే చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. తాజా విజయంతో భారత అంతరిక్ష యానంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ రంగం కూడా ఒక కీలక శక్తిగా నిలిచింది.

## ఎడిటర్ వ్యూ

## మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ

- మొదటి పేజి తరువాయి

విఫలమైందో చెప్పడానికి ఇది నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ దారుణానికి చంద్రబాబు ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఆయన విమర్శించారు. ఈ ఘటన బుధవారమే జరిగినా, మూడు రోజులపాటు దానిని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, చివరకు ఆ వీడియోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చి రాష్ట్ర ప్రజలంతా ఈ పరిపాలనను అసహ్యించుకున్న తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పుడు తానేదో గొప్పగా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు హడావుడి చేయడం మరింత సిగ్గుచేటని అన్నారు. ఆ వీడియోలను కప్పిపుచ్చడంపై చూపిన శ్రద్ధను నిందితులను పట్టుకోవడంపై చూపలేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తనపై తొలిసారి దాడి జరిగిన వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించినప్పుడు వారు స్పందించి ఉంటే, ఆ తర్వాత ఇంతటి ఘోరం జరిగేది కాదు కదా అని ప్రశ్నించారు. ఆమె ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని ఉంటే ఈ దారుణం జరిగేదా? అని నిలదీశారు. ఫిర్యాదు చేసిన మహిళకు రక్షణ కల్పించకుండా మౌనం వహించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. "అసలు పోలీస్ స్టేషన్లు ఉన్నది ఎందుకు? బాధితుల ఫిర్యాదులను స్వీకరించడానికా? లేక అధికార పార్టీ నాయకులు ఏం చెబితే అది చేయడానికా? బాధితురాలికి అండగా నిలవకపోగా, పంచాయితీలు చేయడానికి ప్రయత్నిస్తారా? వీడియోలు బయటకు వస్తేనే చట్టం మేల్కొంటుందా? బాధితురాలి ఫిర్యాదుకు విలువ లేదా? నేరం జరుగుతున్నప్పుడు స్పందించకుండా, ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికిన తర్వాత చర్యల పేరుతో నాటకాలు ఆడటం ఏ రకమైన పోలీసింగ్? రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఈ చంద్రబాబు ప్రభుత్వం కావాలనే దాడులను ప్రోత్సహించింది. ఆ అరాచకాలను కప్పిపుచ్చడానికి పోలీసు వ్యవస్థను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. చట్టాన్ని అధికార పార్టీకి చుట్టంగా, ప్రతిపక్షాలపై వేధింపులకు, అక్రమ కేసులకు ఒక సాధనంగా మార్చి రాష్ట్రాన్ని జంగిల్‌రాజ్‌గా దిగజార్చింది" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

అధికార పార్టీ నాయకులు ఏం చేసినా పోలీసులు రక్షిస్తారనే ధైర్యం ఈ రెడ్‌బుక్‌పాలనలో గ్రామాలు, వార్డుల స్థాయి వరకూ పాకిందని జగన్ అన్నారు. అందుకే టీడీపీ కూటమికి చెందిన పలువురు నాయకులు దుశ్శాసనుల్లా తయారయ్యారని మండిపడ్డారు. ఎలాంటి దారుణాలు చేసినా, ముఖ్యంగా మహిళలపై దాడి చేసినా, తమను కాపాడటానికి చంద్రబాబు ఉన్నారనే ధైర్యం వారిలో పెరిగిపోయిందని ధ్వజమెత్తారు.

ఈ పరిస్థితి రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా చేసిందని జగన్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల దురాగతాల నుంచి తమను తాము కాపాడుకోవాల్సిన దుస్థితికి మహిళల చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారూ, ఇదేనా మీరు చెప్పే మహిళా భద్రత? ఇదేనా మీ సుపరిపాలన? ఇదేనా మీ పోలీసింగ్? మహిళల ఆగ్రహమే మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుంది" అని ఆయన హెచ్చరించారు.

## గోదావరిలో గల్లంతైన ఐదుగురూ మృతి.. చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

- మొదటి పేజి తరువాయి

ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేశ్ అనే ఐదుగురు ఈ దుర్ఘటనలో మరణించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన ఆర్థిక, నిత్యావసర సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ దారుణ ఉదంతం తనను తీవ్రంగా కలిచివేసిందనిపవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ప్రభుత్వం తరఫున వారికి ఎలాంటి లోటు రాకుండా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సాధారణంగా చేపల వేటకు వెళ్లే ప్రాంతంలో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ప్రభుత్వ సాయం అందేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేస్తూ... మృతుల కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు

## బహదూర్‌గూడలో మళ్లీ ఉద్రిక్తత.. పోలీసులపై కారం చల్లిన రైతులు

- మొదటి పేజి తరువాయి

పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆగ్రహానికి గురైన కొందరు రైతులు పోలీసులపై కారం చల్లి, రాళ్లు, కుర్చీలు విసురుతూ దాడికి దిగారు. ఈ ఘటనలో పలువురు కానిస్టేబుళ్లు, ఎస్‌ఐలు, సీఐలకు గాయాలయ్యాయి. గాయపడిన అధికారులకు చికిత్స అందించారు. డీసీపీకి కూడా గాయాలైనట్టు తెలుస్తోంది. ఈ ఘటటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం సుమారు 600 ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అయితే తమ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమంటూ రైతులు ఐదు రోజులుగా నిరసన కొనసాగిస్తున్నారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

భూముల స్వాధీన ప్రక్రియ కోసం శనివారం ఉదయం హైడ్రా అధికారులు భారీ బందోబస్తుతో అక్కడికి చేరుకున్నారు. అధికారులు ముందుకు సాగేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. ఉదయం మొదలైన ఉద్రిక్తత సాయంత్రానికి మరింత తీవ్రరూపం దాల్చింది. పరిస్థితి చేదాటడంతో డీసీపీ యోగేశ్ గౌతమ్ రంగంలోకి దిగారు. వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని, చర్చలు జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా కలెక్టర్‌కు విన్నవించుకునే అవకాశం కల్పిస్తారని చెప్పారు. రైతుల అనుమతి లేకుండా ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోబోరని హామీ ఇచ్చారు. అయినప్పటికీ.. రైతులు వెనక్కి తగ్గలేదు. నిరసన కొనసాగిస్తామని భీష్మించారు.

## 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

- మొదటి పేజి తరువాయి

**అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, దానిని తొలగించి ఇప్పుడు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని శుభ్రం చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహితంగా మారుస్తామని ప్రకటించారు. దీనికోసం రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే 8 ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ-ఆటోలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేరుచేయాలని, 'నెట్ జీరో' వ్యర్థాల విధానాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**తప్పు ఎవరు చేసినా ఉపేక్షించం**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేకపోయిందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయాల్లో క్రిమినల్ ధోరణులు, కుట్రలు, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టి, ప్రశ్నిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ అనడం దారుణమన్నారు.

ప్రజల జీవితాలకు ఆటంకం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని, తప్పు చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గుంటూరులో మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన టీడీపీ కార్యకర్తను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసి అరెస్ట్ చేయించామని, శ్రీకాకుళం ఘటనలోనూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు**

తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, పేదల పక్షాన నిలిచే మనసుందని అన్నారు. ఈ నెల 22 నుంచి 24 మధ్య "తల్లికి వందనం" పథకం కింద 67.47 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,122 కోట్లు జమ చేయనున్నట్లు ప్రకటించారు.

మరోవైపు, 12 ఏళ్ల క్రితం నీళ్లు లేక ఇబ్బంది పడిన కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా 450 టీఎంసీల గోదావరి జలాలను అందించి రూ.50 వేల కోట్ల సంపద సృష్టించామని గుర్తుచేశారు. అక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తూ ఆదుకుంటున్నామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి అన్నే నరసింహారావు దంపతులు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. సాయి శ్వేత అనే గృహిణి అమరావతి కోసం తన బంగారు గాజులను విరాళంగా ఇచ్చారు. వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

- మొదటి పేజి తరువాయి

రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ కాదు.. మోడీ రాజీనామా చేయాలి

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమం చేసి తీరుతామని తేల్చిచెప్పింది.

ఈ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ ఫౌండర్ అభిజిత్ దీప్కే మాట్లాడుతూ.. సోనమ్ వాంగ్ చుక్? దీక్షను భగ్నం చేసినంత మాత్రాన మా ఉద్యమం ఆగుతుందనుకుంటే అది వారి పొరపాటేనని అన్నారు. మేము ఇప్పటి వరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాం.. కానీ శాంతియుతంగా చేస్తోన్న మా దీక్షను భగ్నం చేశాక ఇప్పుడు ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని దీప్కే పేర్కొన్నారు. మేం ఇక్కడే ఉంటాం.. సోనమ్ స్థానంలో దీక్షను యధావిధిగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జులై 20న తలపెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమం విజయవంతం చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరూ వెనక్కి తగ్గొద్దని.. పెద్ద ఎత్తున జంతర్ మంతర్?కు తరలిరావాలని మద్దతుదారులకు సూచించారు.

సోనమ్ వాంగ్ చుక్?ను దీక్షా శిబిరం నుంచి పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సీజేపీ మద్దతుదారులపై పోలీసులు విచక్షణరహితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. శాంతియుతంగా చేస్తోన్న తమ దీక్షను భగ్నం చేసి ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని అన్నారు. మమ్మల్ని ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో మా ఉద్యమం మరింత విస్తరిస్తుందని హెచ్చరించారు.

## హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన నారా లోకేశ్..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కల్యాణ్‌ను లోకేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా "పవనన్న త్వరగా కోలుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. భుజానికి అయిన గాయం, జరిగిన శస్త్రచికిత్స వివరాలను అడిగారు. వైద్యుల సూచనల మేరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. తన పరామర్శ అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని పరామర్శించాను. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాను. వైద్యుల సూచనలు పాటిస్తూ వీలైనంత మేర విశ్రాంతి తీసుకోవాలని సూచించాను" అని తెలిపారు. గతంలో భుజానికి గాయం కావడంతో పవన్ కల్యాణ్ కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో ఆయన కుడి భుజానికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత ఆయన హైదరాబాద్‌లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి పరామర్శిస్తున్నారు.

### గోదావరిలో ఐదుగురు గిరిజన మహిళలు గల్లంతు:

## ముగ్గురి మృతదేహాలు లభ్యం

- మొదటి పేజి తరువాయి

ప్రమాదానికి గురైన వారంతా గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందినవారు. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, స్థానికులు కలిసి నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ముగ్గురి మృతదేహాలు లభ్యమవ్వగా, మిగిలిన ఇద్దరి కోసం వెతుకులాట కొనసాగుతోంది. మరణించిన వారిని ఊకె సుశీల (37), ఊకె లక్ష్మి (37), తుర్రం భారతి (40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేష్ (38)గా గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు చనిపోవడంతో గొమ్ముకొత్తగూడెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రస్తుతం మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాక వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. కాగా, ఈ ప్రమాదంపై ఏపీ మంత్రి సంధ్యారాణి స్పందిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో గత కొంతకాలంగా ప్రారంభోత్సవ తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. శనివారం సాయంత్రం విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, ఈ కీలక ప్రకటన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని పర్యాటకం, పోర్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక ప్రగతితో కలిసి ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రను 'అన్‌స్టాపబుల్' శక్తిగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం వద్ద, విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి-16కు సమీపంలో సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ప్రఖ్యాత మౌలిక సదుపాయాల సంస్థ జీఎంఆర్ గ్రూప్‌కు చెందిన 'జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (+ఎxూూా)' ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. తొలి దశలో భాగంగా రూ. 4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టును నిర్మించారు. మొదటి దశలో ఏటా 63 లక్షల (6.3 మిలియన్ల) మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండో దశలో 1.2 కోట్లు, మూడో దశలో 1.8 కోట్ల మందికి విస్తరించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఈ ప్రాజెక్టు పలు ప్రభుత్వాల హయాంలో పురోగతి సాధించింది. 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2024 సెప్టెంబర్‌లో ఈ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా నామకరణం చేశారు. ప్రస్తుతం విశాఖ నగరంలోని ఐఎన్‌ఎస్ డేగా నేవల్ ఎయిర్‌బేస్ నుంచి కొనసాగుతున్న పౌర విమానయాన కార్యకలాపాలు దశలవారీగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు మారనున్నాయి. ఈ విమానాశ్రయం చుట్టూ 'ఏరోట్రోపాలిస్'ను అభివృద్ధి చేసే ప్రణాళికలు కూడా ఉన్నాయి. ఈ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ముందు ఎన్సీపీ విలీనం.. తర్వాత ఎన్డీయేలోకి.. మహారాష్ట్రలో బీజేపీ మాస్టర్ ప్లాన్!

- మొదటి పేజి తరువాయి

ఫార్ములాను బీజేపీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై రెండు వర్గాల మధ్య లోతైన చర్చలు జరుగుతున్నాయని.. 15 రోజుల్లో తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెప్పినట్లు 'న్యూస్18' పేర్కొంది. 2023 జులైలో ఎన్సీపీ చీలిపోయిన తర్వాత అజిత్ పవార్ వర్గం బీజేపీ-శివసేన ప్రభుత్వంలో చేరింది. ఈ ఏడాది బరామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించారు. అప్పటి నుంచి రెండు వర్గాల విలీనంపై మళ్లీ చర్చలు ఊపందుకున్నాయి. ఇటీవల ఎన్డీయే నేతలు, రెండు ఎన్సీపీ వర్గాల ప్రతినిధులు పలుమార్లు సమావేశమైనట్లు సమాచారం. ఒకవేళ విలీనం సాధ్యంకాకపోతే.. శరద్ పవార్ వర్గం ప్రత్యేక పార్టీగానే ఎన్డీయేలో చేరడం లేదా ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలనూ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ వర్గానికి చెందిన ఎక్కువ మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు నేరుగా ఎన్డీయేలో చేరాలని కోరుకుంటున్నట్లు సమాచారం. కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వాల్లో భాగమైతే పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారని తెలుస్తోంది. విలీనం జరిగితే పార్టీ అధ్యక్ష పదవిని సునేత్రా పవార్‌కు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అలాగే మహారాష్ట్ర ఆర్థిక శాఖ తమ వర్గానికే ఇవ్వాలని ఆమె పట్టుబడుతున్నారని, శరద్ పవార్ వర్గం కూడా అదే శాఖపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్‌లో మళ్లీ ప్రవేశపెట్టాలని ఎన్డీయే భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## పార్కుల్లో పచ్చదనం పెంచండి

**50 పార్కులు, మియావాకి అడవుల అభివృద్ధికి వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఆదేశం**

**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూలై 18:** నగరంలోని పార్కుల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పచ్చదనం పెంపొందించాలని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అధికారులను ఆదేశించారు.

శనివారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో అటవీశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, నగర పరిధిలో 50 పార్కులను అభివృద్ధి చేసి ఆకుపచ్చగా మార్చాలని చెప్పారు.

ఎంవీపీ కాలనీలోని వీఎంఆర్డీఏ నర్సరీని ప్రైవేటు నర్సరీలకు దీటుగా తీర్చిదిద్దాలని, విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. తక్కువ స్థలంలో ఎక్కువ పచ్చదనం వచ్చేలా మియావాకి పార్కుల సంఖ్యను పెంచాలని, వీఎంఆర్డీఏ లేఅవుట్లలో హరితం పెంచే చర్యలు తీసుకోవాలన్నారు.

అదేవిధంగా బోగాపురం విమానాశ్రయానికి వెళ్లే ప్రధాన



రహదారుల మధ్య డివైడర్లలో ఆకర్షణీయమైన, ఏపుగా పెరిగే చెట్లు నాటాలని ఆదేశించారు.

సమావేశంలో కార్యదర్శి మురళీకృష్ణ, డీఎఫ్ఓ ఎ.వి. రమణమూర్తి, ఎఫ్ఆర్ఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ఘటనకు బాధ్యత వహించి హోంమంత్రి రాజీనామా చేయాలి:వరుదు కళ్యాణి



**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 18**:గుంటూరులో టీడీపీ నాయకుడు ఒక మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటన సిగ్గుచేటని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు.

లంచం ఇవ్వలేదని 15న జరిగిన ఈ దాడిపై పోలీసులు 3 రోజులు పట్టించుకోలేదని, పత్రికలలో వార్త వచ్చాకనే సీఎం చంద్రబాబు స్పందించారని విమర్శించారు. కేసు సెటిల్ చేయడానికి స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రయత్నించారని ఆమె ఆరోపించారు.

హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని, నిందితులతో పాటు నిర్లక్ష్యం వహించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్-3.1ను విజయవంతం చేయాలి

- కలెక్టర్ విజయ కృష్ణన్

**నర్సీపట్నం, జూలై 18 (పెన్ పవర్):**నర్సీపట్నం ఆర్డీవో సమావేశ మందిరంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి విద్యాశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొని విద్యాశాఖలో అమలవుతున్న పలు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జూలై 24న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ మీటింగ్-3.1ను ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఈసారి సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులిద్దరూ తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే విద్యాభివృద్ధికి సహకరించాలనుకునే దాతలను కూడా ఆహ్వానించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించి వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. గత విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి కొనసాగించాలని సూచించారు.




ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు, డీఐఈఓ వినోద్ బాబు, డిప్యూటీ డీఈఓ అప్పారావు, నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి సీహెచ్ తలుపులు, జి.వి.ఎస్. నాగేంద్ర, డివిజన్ పరిధిలోని ఏడు మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై 31న కలెక్టరేట్ ముట్టడి

- ముంచంగిపుట్టులో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ.
- అల్లూరి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.**అల్లూరి జిల్లా పాడేరులో ఈ నెల 31న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్నా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు కార్మికులకు పిలుపునిచ్చారు. శంకర్రావు ఆధ్వర్యంలో అంగన్వాడి యూనియన్ సమస్యలతో ముద్రించిన పోస్టర్ ను శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ.. ఈనెల 31న కార్మికులకు కనీస వేతనం 26వేలు సాధనకై చలో కలెక్టరేట్ ముట్టడికి అన్ని వర్గాల కార్మికులు తరలిరావాలని విస్తృతం ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో లబ్బూరు పీహెచ్సీ, ఆశ కార్యకర్తలు, సిహెచ్ డబ్ల్యూల సమస్యలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేసినట్లు ఆయన అన్నారు. పాత కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, స్కీమ్ వర్కర్లకు అధికారులు, రాజకీయ వేధింపులు ఆపాలన్ని సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పని భారం పెంచే నవ చేతన యాప్ రద్దు చేయాలనీ, పెన్షన్ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఈనెల 31న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ప్రతి కార్మిక సంఘాలు మద్దతు ఇవ్వాలని కార్మికుల సమస్యలు పోరాటంతోనే సాధించవచ్చు అని శంకర్ రావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్ ఈశ్వరి, ఆర్ విజయ గంగాభవాన్ని వి గంగాభవాని మౌలమ్మ ఆశా కార్యకర్తలు శాంతమ్మ, జెమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామసభ...!

**గ్రామస్తుల అభిప్రాయాన్ని తెలుసుకున్న ధార్మిక్ సేవా ఫౌండేషన్ ప్రతినిధులు**



**కొయ్యూరు, పెన్ పవర్ జులై 18:** మండలంలోని బాలరేవుల గ్రామంలో గ్రామస్తుల త్రాగునీటి కష్టాలు నివారించే చర్యల్లో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ధార్మిక్ సేవా ఫౌండేషన్ ప్రతినిధులు చర్యలు ప్రారంభించారు. దార్మిక్ సేవా ఫౌండేషన్, వేద సంకల్ప ట్రస్ట్ ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి, రట్నాల సూర్య ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం రాష్ట్ర కమిటి సభ్యులు డివిడి ప్రసాద్, బిజెపి నేతలు చక్రరావు, పద్మరాజు(నాని ), అరిమెల రాజు, చంద్రరావు, దేవుడు, నాగేశ్వరరావు తదితరులతో బాలరేవుల గ్రామాన్ని సందర్శించిన అక్కడి పరిస్థితులను అధ్యయనం చేశారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. శిదిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న పాఠశాల భవనాన్ని చూసి చలించారు. పాఠశాల భవన మరమ్మత్తులు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు విషయమై గ్రామస్తులతో సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. గ్రామంలో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో గ్రావిటీ పథకం ద్వారా వచ్చే ఊట నీటినే తాగుతూ రోగాల పాలు అవుతున్నామని గ్రామస్తులు రాజశేఖర్ రెడ్డి, సూర్య ల ఎదుట వాపోయారు. దీంతో ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ప్రతినిధి డివిడి ప్రసాద్ బిజెపి నేతల సమాచారంతో గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ధార్మిక సేవా ఫౌండేషన్ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అందుకు తగిన పరిస్థితులను పరిశీలించి అధ్యయనం చేసేందుకు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని త్వరలోనే గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చర్యలతో పాటు, పాఠశాల భవన మరమ్మత్తు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. లక్షలాది రూపాయలు వ్యయంతో నిర్మించే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలనతో పాటు ప్లాంట్ అనంతరం దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## 13వ వార్డులో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"పై అవగాహన కార్యక్రమం




విశాఖ తూర్పు,పెన్ పవర్, జులై 18:కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో అవగాహన సదస్సు నిర్వహించారు. వార్డు శానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ అబ్దుల్ మీరా, వార్డు ఎమినిటీస్ కార్యదర్శి ఒమ్మిచిట్టిబాబు.అధ్యక్షతన శివాజినగర్-1,సెక్టార్-4లో కార్యక్రమం నిర్వహించారు.

వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,మాజీ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరై ప్రసంగించారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమని ఇంట్లోని చెత్తను మూడు రకాలుగా వేరు చేసి క్లాప్ వెహికల్‌కే అందించాలి.డ్రైనేజీలు, రోడ్లపై చెత్త వేయడం వల్ల దోమలు,వ్యాధులు వృద్ధి చెందుతాయని,కుళాయి నీటిని వృధా చేయవద్దు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంటలు తప్పనిసరిగా ఉండాలి"ప్రకృతి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత"అని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.05 కోట్ల తో వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభం

- దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం
- నర్సీపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న చింతకాయల పద్మావతి

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 18) :**నర్సీపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 నిధులతో లింగాపురం బ్రిడ్జి డంపింగ్ యార్డ్ వద్ద రూ.305 లక్షల వ్యయంతో నిర్మించిన తడి, పొడి వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించగా, స్థానికంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, శాసనసభ స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీని గ్రేడ్-1గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 28 వార్డులు డంపింగ్ యార్డులుగా మారాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే స్పీకర్ అయ్యన్నపాత్రుడి చొరవతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. జిందాల్ కంపెనీకి చెత్త ప్రాసెసింగ్ బాధ్యతలు అప్పగించామని, వీఎంఆర్డీఏ నుంచి రూ.4 కోట్ల 11 లక్షలు, స్వచ్ఛ ఆంధ్ర నుంచి రూ.3 కోట్ల 5 లక్షల నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు. గత రెండేళ్లలో మౌలిక సదుపాయాల కోసం రూ.32 కోట్లు వెచ్చించామని, చెత్త సేకరణకు వాహనాలు, పుష్ కార్ట్‌లు సమకూర్చామని ఆమె వివరించారు. ?డంపింగ్ యార్డ్ వద్ద రిటైనింగ్ వాల్ లేకపోవడం వల్ల వర్షాకాలంలో ఉత్తర్వాహిని నది కలుషితం అవుతోందని, వెంటనే వాల్ నిర్మించాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విజయకృష్ణన్, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నర్సీపట్నం గ్రేడ్-1 అయినందుకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆమె, ప్రజలంతా తడి, పొడి చెత్తను విభజించి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఆర్డీవో వి.వి. రమణ, తహశీల్దార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నీట్--2026లో ఆల్ ఇండియా 955వ ర్యాంకుతో సత్తా చాటిన జర్రెల విద్యార్థి

* తొలి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించిన చల్లంగి ధనవర్ధన్



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూలై 18:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల గ్రామానికి చెందిన చల్లంగి సర్వేశ్వర్ రావు--సుశీల దంపతుల ప్రథమ కుమారుడు చల్లంగి ధనవర్ధన్ జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష నీట్--2026లో ఆల్ ఇండియా 955వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు.తొలి ప్రయత్నంలోనే ఈ అత్యుత్తమ ర్యాంకును సాధించి మెడిసిన్ సీటు దక్కించుకోవడం ద్వారా గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచాడు. ధనవర్ధన్ విజయంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.అతని కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా సేవలందించి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకులు ధనవర్ధన్‌ను అభినందించారు.

# జూలై 20న ధారకొండ స్వర్ణ గ్రామ సచివాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 18:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని గ్రామ సచివాలయాల స్థాయిలో నిర్వహించనున్నట్లు జీకేవీధి మండల ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు తెలిపారు.ఈ నెల జూలై 20న ధారకొండ స్వర్ణ గ్రామ సచివాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఎంపీడీవో కోరారు.

## జీవన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన శిక్షణ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూలై 18:**గూడెంకొత్తవీధి మండలం దామనపల్లి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో, చింతపల్లి సహాయ వ్యవసాయ అధికారి తిరుమలరావు ఆదేశాల మేరకు గూడెం కొత్త వీధి వ్యవసాయ అధికారి ఎన్. సురేష్ జీవన ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ బాబు మాట్లాడుతూ, వేసవిలో పచ్చిరొట్ట పైరులను సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా నేలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు సహజసిద్ధంగా అందుతాయని తెలిపారు. అలాగే వరి సాగులో ఎకరానికి 3--4 టన్నుల పశువుల పేడను వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుందని వివరించారు.రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా 100 కిలోల బాగా చితికిన పశువుల పేడలో 300--500 మిల్లీలీటర్ల అజోస్పిరిల్లం, ఫాస్పరస్ కరిగించే బ్యాక్టీరియా (పిఎస్ బి ), పొటాషియం విడుదల చేసే బ్యాక్టీరియా (కెఆర్ బి ) ద్రావణాలను విడివిడిగా లేదా కలిపి వరి దమ్ము సమయంలో లేదా నాటిన 10--15 రోజులలోపు చల్లితే ఆరోగ్యవంతమైన వరి పంటను సాగు చేయవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, జనసేన మండల నాయకుడు కొయ్యం బాలరాజు, కూటమి నాయకులు వెంకటేశ్వర్లు, పల్లం నాయుడు, సతీష్, రైతు దేవసహాయం, ఆత్మ సాంకేతిక సహాయకురాలు మహేశ్వరి, వ్యవసాయ సహాయకురాలు ఉషామణి తదితరులు పాల్గొన్నారు.ఐ

## మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించిన ఎస్సై




**కురుపాం జూలై 18 పెన్ పవర్.**కురుపాం మండలం ధర్మలక్ష్మీపురం గ్రామంలోని జి.టి.డబ్ల్యూ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు.ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఎస్సై రమేష్ నాయుడు మాట్లాడుతూ,యువత,విద్యార్థులు మాదకద్రవ్యాలకు,చెడు అలవాట్లకు దూరంగా ఉండి,మంచి అలవాట్లు కలిగివుండాలని,చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని దిశానిర్దేశం విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట ఆరోగ్యంగా ఉండాలంటే నేల ఆరోగ్యంగా ఉండాలి.






చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కేడిఆర్ డాక్టర్. డి. ఆదిలక్ష్మి.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 18.** పంటలు పండించే నేలలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంట దిగుబడి అధికంగా వస్తుందని చింతపల్లి ప్రాంతీయ పరిశోధన స్థానం ఏడిఆర్ డాక్టర్. డి.ఆదిలక్ష్మి అన్నారు. శనివారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ( ఏపీ ఎఫ్ డి సి ) చింతపల్లి, ఆర్ వి నగర్, పాడేరు డివిజన్ల లో వివిధ హోదాల్లో ఉన్న అధికారులకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లో వర్మికం పోస్ట్ తయారీపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఆర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించడమే కాకుండా అధిక దిగుబడులను సాధించవచ్చునన్నారు. ప్రస్తుతం సేంద్రియ వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉన్నదని అన్నారు. ప్రస్తుతం రసాయనిక ఎరువులను వినియోగించి వ్యవసాయాన్ని చేస్తున్న రైతులు వర్మికం పోస్ట్ ఉపయోగించి రసాయనిక ఎరువులు లేకుండా పంటలను ఏవిధంగా పండించాలి అనేదానిపై వివరించారు. రసాయనక ఎరువులు తగ్గించడం వలన ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చునున్నారు. రసాయనిక ఎరువులు వినియోగించడం మంచిది కాదని సేంద్రియ వ్యవసాయానికి రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి రసాయనిక ఎరువులపై కాకుండా వర్మికం పోస్ట్ ఉపయోగిస్తూ సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రస్తుతం రసాయన ఎరువుల వినియోగం ఎక్కువగా ఉన్నందున వాటిని ఏ విధంగా తగ్గించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త పి జోగారావు మాట్లాడుతూ వర్మికం పోస్ట్ తయారీ, ప్రాముఖ్యత, లాభాలు, మరియు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ డి . వెంకటేష్ బాబు, బి ఎన్ సందీప్ నాయక్, పాడేరు డివిజనల్ మేనేజర్ జి కృష్ణ బాబు, ఆర్ వి నగర్ డివిజనల్ మేనేజర్ బి ఎస్ వి సత్యం, నర్సీపట్నం డివిజన్ మేనేజర్ శ్రీమతి రత్న దీప, చింతపల్లి డివిజనల్ మేనేజర్ సుమారు 35 మంది ఏపీ ఎఫ్డిసి అధికారులు పాల్గొన్నారు.

# చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో మరమ్మతులకు గురైన అంబులెన్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి.




మండల ప్రజలు డిమాండ్.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 18.** చింతపల్లి మండల ప్రజలతోపాటు, జీకే వీధి మండల పరిసర ప్రాంతాలకు పెద్దదిక్కుగానున్న చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో అంబులెన్స్ మరమ్మత్తులకు గురై రోగులకు అందుబాటులో లేకుండా పోయింది. అత్యవసర సమయంలో ప్రాణాలు నిలపవలసిన అంబులెన్సు అందుబాటులో లేకపోవడంతో రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వైద్యం అందించాల్సిన గోల్డెన్ అవర్ లో సరైన రవాణా సౌకర్యంలేక గిరిజన ప్రజలు విలవిలలాడుతున్నారు. చింతపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రెండు అంబులెన్సులు అందుబాటులో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్క అంబులెన్స్ తోనే అత్యవసర వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. మరొక అంబులెన్స్ మరమ్మత్తలకు గురై సేవల వినియోగంలో నిలిపివేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం పడుతూ, ఓ నిండు గర్భిణి మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముగ్గురు క్షతగాత్రులను వారి సహాయకులను ఒకే అంబులెన్స్ లో కిక్కిరిసిపోయేలా ఎక్కించి తరలించిన ఘటన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో వెలుగు చూసింది. గిరిజన ప్రాంతాలకు పెద్దదిక్కుగానున్న ఈ ఆసుపత్రిలో అత్యవసర సేవలు అస్తవ్యస్తంగా మారడంపై సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రస్తుతం చింతపల్లి ఆసుపత్రిలో ఒకే ఒక్క అంబులెన్స్ అందుబాటులో ఉండటంతో ఒకేసారి రెండు మూడు అత్యవసర కేసులు వస్తే పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా నొప్పులతో ఉన్న గర్భిణి మరియు తీవ్ర గాయాలతో ఉన్న ముగ్గురు బాధితులను మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి ఒకే అంబులెన్స్ లో ఇరికించి పంపించడం ఏజెన్సీలో నెలకొన్న వైద్య దుస్థితికి అద్దం పడుతుంది. నిబంధనల ప్రకారం చింతపల్లి ప్రభుత్వాసుపత్రులు రెండు అంబులెన్సులు నిరంతరం సేవలు అందించాల్సి ఉండగా ఒక వాహనం సాంకేతిక లోపంతో మూలన పడి చాలా కాలం అవుతుంది.అయితే మూలన పడిన అంబులెన్స్ ను మరమ్మత్తులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రెండు అంబులెన్సుల సేవలు వినియోగంలో ఉన్నప్పుడే అరకొరగా సేవలు అందేవని, ప్రస్తుతం ఒక్క అంబులెన్స్ తో సేవలు కొనసాగుతూ ఉండటంతో ఒకేసారి అత్యవసర కేసులు వచ్చిన సందర్భాల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో రోగులను ఇతర ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు ఒకే వాహనంలో ఎక్కువ మందిని కూర్చోబెట్టి కిక్కిరిసిన పరిస్థితులలో తరలించాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రాంతంలో పాడేరు తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన చింతపల్లి ఏరియా ఆసుపత్రి ప్రధానంగా ఉన్నది. ఈ ఆసుపత్రిలో అంబులెన్స్ల కొరత రోగులను తరలించడానికి తీవ్ర ప్రభావం చూపుతోందని పలువురు పేర్కొంటున్నారు. మరమ్మతులకు గురైన అంబులెన్స్ ను వెంటనే మరమ్మత్తులు చేయించితిరిగి సేవల్లోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, తక్షణ చర్యలు చేపట్టి మరమ్మతులకు గురైన అంబులెన్స్ ను వినియోగంలోకి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన



**గాజువాక:పెన్ పవర్ ,జులై 18 జీవీఎంసీ 65 వ** వార్డు బానోజీ తోట వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బానోజీ తోట వాస్తవ్యులు యు. శ్రీనివాసరాజు, నాగమణి దంపతులు , బొత్స ముసిలి నాయుడు, లీలావతి వారి ఆర్థిక సహాయంతో అన్నసమారాధన ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో నిర్వహించారు . ప్రసాద వితరణకు కొల్ల బుచ్చిరాజు దంపతుల పార్వతి చారిటబుల్ ట్రస్ట్ వారు 150 ప్లేట్లు ఆలయానికి అందజేశారు . ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తర ఆంధ్రలో ఉత్తర ముఖముగా వెలసిన గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయం ఇది రెండవది ఉత్తర ద్వారములో స్వయంభుగా వెలసిన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామి వెంకటేశ్వర స్వామి. స్వామివారికి ఏడు వారాలు ముడుపులు కట్టి ఎనిమిదవ వారం మొక్కు తీర్చుకున్న వారికి స్వామివారి కరుణ కటాక్షాలు వారిపై ఉంటాయని భక్తులు ప్రగాఢ నమ్మకం. జులై 21 తేదీ మంగళవారం చిత్త నక్షత్రం సందర్భంగా సుదర్శన స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమాలు సుదర్శన్ హోమము ,25 తేదీ తొలి ఏకాదశి చతుర్మాసం ప్రారంభం కారణంగా వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు మరియు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు .ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, విజయ నాయక్, ఆదిలక్ష్మి,ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను పేల్చివేస్తామన్న వ్యాఖ్యలపై కేసు నమోదు

* ప్రభుత్వ ఆస్తులపై బెదిరింపులు చేస్తే చర్యలు
* దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు -- బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవన్న ఎస్పీ అమిత్ బర్దార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఆదివాసీ మహాగర్జన ర్యాలీ, బహిరంగ సభ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌ను పేల్చివేస్తామని కొందరు వ్యక్తులు చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రభుత్వ ఆస్తులను లక్ష్యంగా చేసుకుని ఎటువంటి బెదిరింపు వ్యాఖ్యలు చేసినా అవి తీవ్రమైన నేరంగా పరిగణించబడతాయని ఆయన పేర్కొన్నారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్టంలోని నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి పౌరుడికి ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే హక్కు ఉన్నప్పటికీ, ప్రభుత్వ సంస్థలు లేదా ప్రభుత్వ ఆస్తులను బెదిరించే విధంగా వ్యాఖ్యలు చేయడం, అలాంటి చర్యలకు ప్రేరేపించడం చట్టవిరుద్ధమని ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి ఘటనలను సహించబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# విద్యార్థులకు ఏకరూప వస్త్రాలు( యూనిఫామ్ ) పంపిణీ చేసిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య.



**చింతపల్లి వెన్ పవర్ జూలై 18.** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఏకరూప దుస్తులను( యూనిఫామ్ ) పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పిటిసి బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే అన్ని సకల సదుపాయాలను విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. విద్యార్థులు గొప్పవారైనప్పుడు తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యలో రాణించాలని ఆయన కోరారు. విద్యలో ఎవరు వెనుకబడకూడదని, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యాభ్యాసం చేసి మంచి అధికారులుగా స్థిరపడి ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతర్ల సాగర్, వైసీపీ నాయకుడు చంటి పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గం.

**తల్లిదండ్రులు, గురువులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.**

**విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన మండల న్యాయ సలహాదారు కవడం కృష్ణ.**



**చింతపల్లి పెన్ పవర్ జూలై 18.** సమాజంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, నైతిక విలువలు పాటించినప్పుడే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని మండల న్యాయ సలహాదారు కవడం కృష్ణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు 'సామాజిక బాధ్యత - నైతిక విలువలు' అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు సమాజంలో ఎలా మెలగాలి, జీవితంలో వేటికి ప్రాధాన్యం ఇవ్వాలనే పలు కీలక అంశాలపై ఆసక్తికరమైన ప్రశ్నల ద్వారా అవగాహన కల్పించారు. కేవలం చదువు మాత్రమే ఉంటే సరిపోదని, చదువు కంటే ముందే సత్ప్రవర్తనకు విద్యార్థులు పెద్దపీట వేయాలని సూచించారు. అలాగే, డబ్బు సంపాదనకు మించిన సంపద విద్యాభ్యాసమేనని, కాబట్టి ధనం కంటే చదువుకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. జీవితంలో స్నేహితుల పాత్ర ఉన్నప్పటికీ.. అహర్నిశలు శ్రమించి ప్రయోజకులను చేసే తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పే గురువులకే ఎల్లప్పుడూ ప్రథమ స్థానం ఇవ్వాలని హితవు పలికారు. ఈ సూత్రాలను ఆచరణలో పెట్టే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు. నైతిక విలువలతో పాటు విద్యార్థులు చట్టాలపై కూడా కనీస అవగాహన పెంచుకోవాలని కృష్ణ సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, బాలబాలికల రక్షణ కోసం ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తున్న 'పోక్సో' చట్టం ప్రాముఖ్యతను, చట్టపరమైన పర్యవసానాలను ఆయన కూలంకషంగా వివరించారు. ఎవరూ పెడదారిన పట్టకుండా, చట్టాలను గౌరవిస్తూ తమ లక్ష్యసాధన దిశగా సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఈశ్వర్‌బాబు నాయుడు, సాగిన ఆనంద్ పడాల్, బి.ఈశ్వరరావు తదితరులతో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

## ఎంవివి చేసిన సేవలు చిరస్మరణీయం...!

**ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎం.వి.వి.సత్యనారాయణ 19వ వర్ధంతి నిర్వహణ**



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 18:** చింతపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు, దివంగత ఎం.వి.వి. సత్యనారాయణ 19వ వర్ధంతి సందర్భంగా కొయ్యూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ఎం.వి.వి. సత్యనారాయణ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప ప్రజానాయకుడనికొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, చింతపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దివంగత ఎం.వి.వి. సత్యనారాయణ కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ శ్రీ ఎం.వి.వి. ప్రసాద్, కొయ్యూరు మండలం మాజీ జెడ్పీటీసీ గాడి శ్రీరామమూర్తి, తెలుగుదేశం పార్టీ కొయ్యూరు మండల అధ్యక్షులు కాకూరి చంద్రరావు, మాజీ మండల అధ్యక్షులు ఖాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దుశ్చరి చిట్టిబాబు, కొయ్యూరు మాజీ సర్పంచ్ మా కాడ బాలరాజు, రాజేంద్రపాలెం మాజీ సర్పంచ్ పీట సింహాచలం, మండల, గ్రామస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత నాయకుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అని ఈ సందర్భంగాపేర్కొన్నారు. కార్యక్రమం చివరలో ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఘనంగా నివాళులు అర్పించారు.

## కూటమి ప్రభుత్వం గిరిజనుల పక్షపాతి జిల్లా ఇన్చార్జి గడ్డి ఈశ్వరి



- జీవో నెంబర్ 3ను అమలు చేసి తీరుతాం
- 1/70 డోకా లేదు ఈశ్వరి

**జి.మాడుగుల.పెన్ పవర్.జులై(17)** తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

జీవో నెంబర్ 3ను తీసుకొచ్చిందే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని దాని పునరుద్ధరణ బాధ్యత తమదని ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయబోమని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. జి. మాడుగులలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తామని లేదా ప్రత్యామ్నాయం చూపుతామని నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నామని దానికి సంబంధించిన ఏర్పాట్లు ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇదివరకే జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి అనేక సందర్భాల్లో గిరిజన ప్రజానీకానికి తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు. జీవో నెంబర్ 3 అమలు/ పునరుద్ధరణ/ ప్రత్యామ్నాయ ఆలోచనలు చేసే దిశగా సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని దానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి అందజేసిందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆ నివేదికను స్టడీ చేసి ప్రస్తుతం అడ్వకేట్ జనరల్ కు పంపించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జీవో నెంబర్ 3 అమలుకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉండేందుకు దానిపై న్యాయ సమీక్ష జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజనుల పక్షపాతం ఉంటుందన్నారు . ఈరోజు గిరిజన ప్రజానీకం చేస్తున్న ఉద్యమాన్ని ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఊహించి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సుప్రీంకోర్టులో జీవో నెంబర్ 3న కొట్టేస్తే రివ్యూ పిటిషన్ వేయడానికి కూడా వెనకడగు వేశారన్నారు. దీని గురించి ఆనాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఒక్కరు కూడా నోరెత్తని వారు ఈరోజు పెద్ద పెద్ద శుద్ధ కబుర్లు చెబుతున్నారని తెలిపారు. ఇది మాత్రమే కాకుండా అరకు, పాడేరు నియోజకవర్గాలను జోన్ రెండులో తీసుకొచ్చింది కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రెండులో మార్చేటప్పుడు వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడి ఉంటే వాళ్ళు ముఖ్యమంత్రిని ఒప్పించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని పేర్కొన్నారు.

గిరిజనులకు ఉపాధి చూపించాలన్న ఉద్దేశంతో నాడు ఎన్టీ రామారావు 257 జీవో ఇచ్చి పదవ తరగతి పాస్ అయిన ఫెయిల్ అయిన వారందరికీ ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు, బదిలీలు అన్ని గిరిజనులకే సర్వం హక్కులు ఉండేలా జీవో నెంబర్ 3ను నాడు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారు అన్నారు. జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టులో 2020లో కొట్టేస్తే కనీసం వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండి స్పందించకపోవడంతో మార్గం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ తరహాలో ఉద్యమాలు చేసేందుకు గాని వాక్ స్వాతంత్ర్యంగానే హక్కులను పొందేందుకు గాని ఆరోజు స్వేచ్ఛ లేదన్నారు. ఎవరైనా హక్కుల గురించి మాట్లాడితే ఉద్యమాలు చేస్తామని నోరు తెలిస్తే హౌస్ అరెస్టులు చేసేవారన్నారు. ఈ విషయం గిరిజన ప్రజల్లో ఎంతో ఇబ్బందికి గురిచేసిందన్నారు. జీవో నెంబర్ 3 లేకపోవడం వల్ల పడ్డ ఇబ్బందులు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆనాడు చూసి స్వయంగా ఆ జీవో పునరుద్ధరణకు కృషి చేస్తామని ఇచ్చిన మాటకు ఈరోజు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. జీవో నెంబర్ 3 అమలకు ప్రభుత్వం కట్టుబడి ఉండి దానికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్న సరే వెనక నుండి వైసీపీ చేస్తున్న రాజకీయం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. జీవో నెంబర్ 3 పోవడానికి కారకులైన వారు ఈ రోజు దాని గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

జీవో నెంబర్ 3 లేకుండా చేసింది వైసిపియే అల్లూరి జిల్లాను జోన్ 2 లో పెట్టింది ఆ పార్టీయే

ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా జోన్ 2లో పెట్టారు.... ఇది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని.. జోన్ 2 లో పెట్టినప్పుడు ఇది సరైన పద్ధతి కాదు విశాఖ జిల్లాతో మాకు ఉన్న అనుబంధం ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇక్కడే ఉంటాయన్న విషయం తెలిసినా సరే జూన్ 2 లో అల్లూరి జిల్లాను మార్చడం తగదు అని ఆరోజు వైసిపికి తెలిసిన అదే పని చేసింది అని పేర్కొన్నారు. రంపచోడవరం, పాడేరు, అరకు ....మూడు నియోజకవర్గాలు అల్లూరి జిల్లా కిందకు ఉన్నప్పుడు కాకినాడకు దగ్గరగా రంపచోడవరం ఉంటుందని ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉండే పాడేరు, అరకును కూడా వైసిపి వాళ్ళు జోన్ 2లో ఎలా కలిపారో చెప్పాలని చేశారు. ఆరోజు జీవో నెంబర్ 3 పోవడానికి వైసిపియే కారణం ....ఈరోజు అల్లూరి జిల్లా జోన్ 2 లోకి వెళ్లడానికి కూడా వైసిపి యే కారణమైన వేరే వారి మీద ఈ తప్పుని నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. యధావిధిగా పాడేరు, అరకు ను జోన్ 1 లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది రాష్ట్రపతి ఆమోదంతో జరగాలని పోలవరం మార్కాపురం జిల్లాల విభజనలో జోన్లు ఏర్పాట్ల సమయంలో మన జోన్ ప్రక్రియ కూడా పూర్తయ్యే ఇలా చూస్తారని చెప్పారు.

1/70కి నష్టం జరిగితే అంత ఐక్యంగా పోరాడుతాం

భూ బదలాయింపు చట్టం 1/70 కి నష్టం జరిగితే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా అంత ఐక్యంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉంటుందని అన్నారు. గిరిజనుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గిరిజనులకు ఏ ప్రదేశంలో అన్యాయం జరిగిందన్న అక్కడ ఖచ్చితంగా వారికి న్యాయం జరిగేలా చూసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 1/70 చట్టం సంరక్షణ కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా నాగరాజు బొర్రా విజయ రాణి లంబూరి అప్పలరాజు వంతాల కొండలరావు సోమెలి చిట్టిబాబు కిముడు కళ్యాణం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు బోడిరాజు మృతి



ఎంపీపీఎస్ బలదలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.** మండలంలో గల కర్రిముఖిపుట్టు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ముఖి బోడిరాజు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మండలంలోని జర్జుల పంచాయతీ, బలడా గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో నిస్వార్థంగా, మానవత దృక్పథంతో విద్యార్థుల ఉజ్వాలా భవిష్యత్తు కోసం తమ సమయాన్ని కేటాయించిన ఆయన అనారోగ్యంతో అకాల మరణం చెందటం కుటుంబ సభ్యులకు మాత్రమే కాక అందరిని కలచివేసింది. మృదు స్వభావిగా అందరి మన్ననాలు పొందిన అక్షరజ్యోతి భౌతికంగా దూరమైపోవడం ఉపాధ్యాయ లోకం జీర్ణించుకోలేకపోతుంది. మృతి చెందిన ఉపాధ్యాయుడు బోడీరాజుకు భార్య ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. మాస్టారు మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం దహన సంస్కారాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మండల స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం.




**గుమ్మలక్ష్మీపురం జూలై 18 పెన్ పవర్.** మండలంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ,ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ సరకులు),ఆహార భద్రత,సంక్షేమ పథకాల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం మండల స్థాయి విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ గ్రామీణ స్థాయిలో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని నిర్ధరించడానికి పనిచేస్తుందన్నారు. రేషన్ సరకుల పంపిణీ,పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు,గురుకుల విద్యాలయాలు,హాస్టళ్లు,అంగన్వాడీ కేంద్రాలకు సకాలంలో బియ్యం,ఇతర సరకులు అందుతున్నాయా లేదా,అందులో ఉన్న లోటుపాట్లు,సమస్యలు,సరకుల నాణ్యత,తదితర అంశాలపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకోసారి విజిలెన్స్ కమిటీ సమావేశాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంఈవో సి. హెచ్ శ్రీనివాసరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ గౌరమ్మ, రిపోర్టర్స్ టి.వినోద్,కె.రాజా,డిటి పి.శ్రీనివాసరావు,ఆర్ ఐ శివరామకృష్ణ,కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొవరోజుకు చేరిన శాంతియుత నిరసన

- న్యాయం కోసం అక్క చెల్లెలు ఎదురుచూపు...
- ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుస్తారా లేదా...
- బాధితులకు పూర్తి న్యాయం జరిగేది ఎప్పుడు...



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 18:** మండలం లో ఇంకా న్యాయం కోసం అక్క చెల్లెలు చేస్తున్న నిరసన శనివారం నాలుగవ రోజుకు చేరుకుంది. అయినా సరే ఇప్పటివరకు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు అయితే శనివారం టీడీపీ నాయకులు ఎం.వి.వి. ప్రసాద్ , మాజీ జెడ్పీటీసీ. గాడి శ్రీరామ్మూర్తి, మండల ప్రెసిడెంట్ కాకూరు చందర్రావు, దుచ్చరి చిట్టిబాబు. రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం మరియు టిడిపి సీనియర్ నాయకుడు బకీర్ ఖాన్ బాధితులను పరామర్శించారు.అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారు, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని పై అధికారులను డిమాండ్ చేశారు అయితే బాధితులకు న్యాయం జరుగుతుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## ప్రభుత్వ కార్యాలయాలకు చెత్త సేకరణ బకెట్ల పంపిణీ



**పెన్ పవర్ న్యూస్ పద్మనాభం :** పద్మనాభం మండల కేంద్రంలోని మండల కాంప్లెక్స్‌లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు శ్రీ అనంతపద్మనాభ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో చెత్త సేకరణ బకెట్లను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు డి. గోపాలకృష్ణమూర్తి రాజు మరియు మండల ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో కార్యాలయానికి ఒకటి నుంచి నాలుగు వరకు చెత్త సేకరణ బకెట్లను అందజేశారు. పద్మనాభం తహసీల్దార్ డి. శైలజ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ సమక్షంలో ఎంపీడీవో కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ, ఎంఈఓ కార్యాలయం, ఉపాధి హామీ పథకం, వెలుగు తదితర ప్రభుత్వ కార్యాలయాలకు బకెట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యులు కె. దామోదర్ రావు, తెలుగుదేశం నాయకులు రామరాజు, కె.వి. సత్యనారాయణ, ఆర్. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తూర్పులో "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జూలై 18:** విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు బాలాజీ నగర్‌లో శనివారం "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించారు.

జీవీఎంసీ, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ, దోమల నియంత్రణపై అవగాహన కల్పించారు. యూపీహెచ్ హాస్పిటల్ పార్కును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ముగడ రాజారావు, వార్డు నాయకులు కాకి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 66 వార్డ్ లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర



**గాజువాక :పెన్ పవర్ ,జులై 18** జీవీఎంసీ 66 వార్డులో ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర , శుభ్రత పరిశుభ్రత పై కూటమి ప్రభుత్వం ప్రతినెల మార్కెట్ తో పాటు, ప్రతి ఇంటింటికి వెళ్లి, ఆరోగ్యం పట్ల, తడి చెత్త,పొడి చెత్త, ప్లాస్టిక్ నివారణపై, కుండీల్లో నిలువులపై, వేస్ట్ సామాన్లు పై, అధికారులతో కలిసి అవగాహన కల్పించారు , ఈ కార్యక్రమం జీవీఎంసీ ఏ ఎమ్ హెచ్ ఓ కిరణ్ , వివిధ జీవీఎంసీ శాఖల అధికారులు, వార్డు శానిటేషన్ డిపార్ట్మెంట్, సచివాలయం సిబ్బంది, వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు, వార్డు సీనియర్ తెలుగుదేశం నాయకుడు లక్ష్మణరావు, వార్డ్ మైనారిటీ అధ్యక్షుడు, ఇంతియాజ్ మహమ్మద్ భాష, మార్కెట్ యూనియన్ సభ్యులు, అందరూ పాల్గొన్నారు అందరికీ అవగాహన కల్పించారు , రాష్ట్ర అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమం పై ప్రతి ఒక్కరూ పాటించడం విశేషం .

## 28 ఐసిడిఎస్ ఆయా పోస్టులకు ఆర్డర్స్...!

- సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఆర్డర్ కాపీ ఇస్తున్న ఎంపీపీ రమేష్ బాబు, ఎంవివి ప్రసాద్.



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 18:** మండలంలోని ఖాళీగా ఉన్న 37 అంగన్వాడి ఆయా పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా అందులో 28 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్ దేవమణి తెలిపారు. శనివారం ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ చేతుల మీదుగా సెలెక్ట్ అయిన 28 మంది అభ్యర్థులకు సెలెక్ట్ ఆర్డర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెలెక్ట్ అయిన అభ్యర్థులు తమ విధులను సక్రమంగా చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కాకూరు చందర్రావు, వైసిపి మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేగేటి ముసిలినాయుడు, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, దుచ్చరి చిట్టిబాబు, లోత భీమరాజు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం...!

- మండల కేంద్రం స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర లో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి.




**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 18:** పరిసరాల పరిశుభ్రత పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తేనే వ్యాధుల బారిన పడే ప్రమాదం తప్పదని పాడేరు నియోజక వర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. కొయ్యూరు మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో శనివారం ఎంపీడీవో జీవిడి ప్రసాద్, తహసీల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఇక్కడ పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత ఇళ్లల్లో పరిసరాలను ఎప్పటికప్పుడు నివారించుకోవాలనిసూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన ర్యాలీ లో ఆమె పాల్గొన్నారు. అనంతరం గిడ్డి ఈశ్వరి విలేకర్ల తో మాట్లాడుతూ...పట్టణాలకే పరిమితమైన చెత్త ఈ రోజు గ్రామాల్లో అదే విధంగా దర్శనమిస్తుందాన్నారు. మనమంతా ఆరోగ్యం ఉండటం కోసం తడి పొడి చెత్తను వేరు చేయడం అనేది ప్రాధమిక అంశంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చెత్త నుండి సంపద సృష్టించడం అనేది చంద్రబాబు నాయుడు ఆలోచన నుంచి వచ్చిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవిడి ప్రసాద్, తహసీల్దార్ ప్రసాదరావు, జిసిసీసీ మాజీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, నోంద్రు శ్రీను, మెడబోయిన సత్తిబాబు, పలువురు అధికార్లు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: గిడ్డి ఈశ్వరి



**జి.మాడుగుల. పెన్ పవర్ జులై(17)** మహిళల ఆర్థిక సాధికారత స్వయం సమృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో ఏపీఎం భద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన డబ్బులు--మన లెక్కలు' అవగాహన కార్యక్రమం, ట్రైకర్ రుణాల మంజూరు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. ఏపీఎం భద్రరావు సంఘాల సభ్యులకు 'మన డబ్బులు--మన లెక్కలు' యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చి, పొదుపులు, రుణాల వివరాలను యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. మండలంలో 91 మంది లబ్ధిదారులకు ట్రైకర్ రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రుణ పత్రాలు పంపిణీ చేయడంతో పాటు, ఎఫ్.పీ.వో ప్రతినిధులకు అందజేసిన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ డైరెక్టర్ కృష్ణారావు, రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, డీపీఎం శ్రీనివాసరావు, ఎంపీపీ అప్పలరాజు, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, టీడీపీ నాయకులు చిట్టిబాబు, కొండలరావు, కళ్యాణం, నాగబ్బాయి, భీమ్‌బాబు, చిరంజీవి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత గంజాయి నిర్మూలన అవగాహన కార్యక్రమం ఎస్ఐ సాయిరాం పడాల్




**జి.మాడుగుల.పెన్ పవర్.జులై(17)** జిమాడుగుల మండలం లోచల పంచాయతీ కజ్జా పల్లి గ్రామంలో ఈరోజు జిమాడుగుల పోలీస్ శాఖ ఎస్ఐ సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో మహిళలకు భద్రత అలాగే సైబర్ నేరాల గురించి గంజాయి వల్ల జరిగే దుష్పరిణామాలు వల్ల జరిగే అనర్థాలు గురించి ఎస్ఐ సాయిరాం పడాల్ గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

## పరిశుభ్రత పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి.




- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుదాం.
- ప్రభుత్వ విప్ డకురుపాం ఎమ్మెల్యే. తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం జూలై 18 పెన్ పవర్.** "స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,గుమ్మలక్ష్మీపురం మండలం దిగువ మండ గ్రామంలో శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ,ప్రతి నెల మూడవ శనివారం నాడు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధులు,పరిసర ప్రాంతాలను స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, గ్రామస్తులతో కలిసి పరిశుభ్రం చేశారు.అనంతరం స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు.పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని,వీధుల్లో ఏర్పాటు చేసిన చెత్త కుండీలు వద్ద మాత్రమే చెత్త వెయ్యాలని సూచించారు.పరిశుభ్రతను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రజలకు సూచించారు.స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన,చైతన్యం పెంపొందుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.సచివాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు,కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి,అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు,టిడిపి మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్,ఎస్టీ మోర్చా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్,మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ పాలక క్రాంతి కుమార్,మండ బూత్ ఇన్ ఛార్జ్ లింగరాజు,జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్,కూటమి నాయకులు,,ఎంపిడిఓ శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జులై 18** జీవీఎంసీ 85 వ వార్డు నాయకుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు దిబ్బపాలెం ,దానబోయినపాలెం అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు . పిల్లలకి సరైన పౌష్టిక ఆహారం అందుతున్నాయో లేదని అంగన్వాడీ కార్యకర్తలను, పిల్లల తల్లులను అడిగి తెలుసుకున్నారు . వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు . అంగన్వాడి పక్కా బిల్డింగ్ లు లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పిల్లలు ఉండటానికి, రేషను నిల్వ ఉంచడానికి, మరియు వంట చేసుకోవడం, ఒకే గది ఉండడం వలన ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరిగితాయని భయంతో అంగన్వాడి కేంద్రాలు నడిపిస్తున్నామని, తెలిపారు . ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అతిత్వరలోనే ఈ యొక్క సమస్యను పరిష్కరిస్తామని, పక్కా బిల్డింగ్ ని మంజూరు చేయడానికి కృషి చేస్తానని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు,85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర, జనసేన అధ్యక్షుడు గవర సోమశేఖర్, పార్లమెంటు ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు, మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, బలిరెడ్డి సత్యనారాయణ, కోసూరి తాతారావు,



విందుల రాజు, డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, మాడిశ వెంకటరావు, ఈగల పోలి నాయుడు, గొల్లవిల్లి కమాండో నూకరాజు,ఉరుకూటి రాజు, ఉరుకూటి రామనాయుడు, పొన్నగంటి వెంకటరమణ, బండారు చందు, గొల్లవిల్లి శివకుమార్, అచ్యుత్,ఈగల కన్నారావు, దానబాల అర్జున, రవి, అమరపిన్ని త్రినాధ్, పాముల వసంత్, వార్డ్ మహిళా అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, మహిళా కార్యదర్శి రావాడ శిరీష, ఐ టి డి పి సెక్రటరీ గోపి శెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సైట్‌కు వ్యతిరేకంగా అస్సంపల్లిలో పోరాట శంఖారావం





- రహస్య సర్వేలపై ప్రభుత్వాన్ని నిలదీసిన సీపీఎం
- గిరిజన హక్కుల పరిరక్షణకు ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, జూలై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జెర్రెల పంచాయతీ పరిధిలోని అస్సంపల్లి గ్రామంలో బాక్సైట్ రహస్య సర్వేలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో శనివారం బాక్సైట్ కొండలపై భారీ బహిరంగ సభ నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జెర్రెల కొండల్లో బాక్సైట్ తవ్వకాల కోసం ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలు రహస్యంగా సర్వేలు నిర్వహిస్తున్నారనే సమాచారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ గిరిజన ప్రాంతాల్లో స్థానిక ప్రజల అనుమతి లేకుండా ఎలాంటి సర్వేలు, మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.రహస్య సర్వేల వెనుక ఉన్న వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజలకు వెల్లడించి, దీనిపై అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా, రహస్యంగా మంజూరు చేసిన అన్ని మైనింగ్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కోరారు.గిరిజన ప్రాంతాల్లోని సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, గిరిజనుల భూములు, అడవులు, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఎం నాయకులు హెచ్చరించారు.సభలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలనర్స, అనంతగిరి జడ్పీటీసీ దిసరి గంగరాజు, కార్యవర్గ సభ్యులు సీఐటియు సభ్యులు,బోనంగి చిన్నయ్య పడాల్, ఎస్.బి. పోతురాజు, బోడయ్య పడాల్, గడుతూరి సత్యనారాయణ, గాలికొండ ఎంపీటీసీ, గూడెంకొత్తవీధి మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, గిరిజన సంఘం నాయకులు కొర్ర బాలయ్య, చిరంజీవి,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు.

## పాడే మోసిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు



**జి.మాడుగుల.పెన్ పవర్.జులై(17)** మండలం గొడ్డుబూసుల గ్రామనికి చెందిన వైయస్సార్సీపి సీనియర్ నాయకులు వండ్లబు దేముళ్ళు నాయుడు నిన్న సాయంత్రం గుండెపోటుతో మరణించారు, ఈ మరణ వార్త తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గొడ్డుబూసుల గ్రామంలో అంతక్రియల్లో హాజరై దేముళ్ళనాయుడు గారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు, ఆయన పార్టీకి చేసిన సేవలు మరవలేమని ఆయన హఠాత్ మరణం చాలా బాధాకరం అని అన్నారు, ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి కోరారు,దుఃఖంతో ఉన్న కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సంతాపం తెలిపారు,బి

శాసన సభ్యులతో పాటు నివాళులర్పించిన వారు మండల పార్టీ అధ్యక్షులు నూర్మని మత్స్యకొండం నాయుడు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి వంజరి సీతారాం నాయుడు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి పాంగి ఆంధ్రేయ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిర్మ పండన్న, మాజీ సర్పంచులు కిముడు రాంబాబు, ఐసారం హనుమంత రావు, మసడి గంగరాజు, సీనియర్ నాయకులు పాంగి చిట్టిబాబు, క్రిస్టియన్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు వంతల కృష్ణారావు,వంతల రమణ, బెదర బంగార్రాజు,తుబూరు బాలు, గెమ్మెలి లక్ష్మీనాయుడు, కుడుముల లక్ష్మణ్,బోనంగి అనిల్ కుమార్, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు నియామక పత్రాలు అందజేత

- విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి.
- ముంచంగిపుట్టు ఐసిడిఎస్ సిడిపిఓ విమల కుమారి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.**మండలంలో నూతనంగా ఎంపికైనా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు నియామక పత్రం అందజేసినట్లు మండల ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమే మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమకు కేటాయించిన కేంద్రాలలో విధుల్లోకి చేరి ప్రభుత్వ నిబంధనలు మేరకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన ఐసీడీఎస్ సేవలను అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వచ్చే చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్య, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ రాజేశ్వరి, ఐసిడిఎస్ సిబ్బంది నూతనంగా ఎంపికైన అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో 'స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం

**మొక్కలు నాటి పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించిన జేసీ తిరుమని శ్రీపూజ**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 18:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్‌లో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర (సస)' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ తిరుమని శ్రీపూజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటి, అధికారులు, ఉద్యోగులతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, కార్యాలయాలు, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర చెత్తతో కలపకుండా వేరు చేసి, నిర్దేశిత విధానంలో పారవేయాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గణేష్ చారిటబుల్ ట్రస్టు ద్వారా నోట్ బుక్స్ పెన్స్ పంపిణి



**జి.మాడుగుల పెన్ పవర్ జులై (17)** మండలం సోలభం పంచాయతీ ఎగువ కంటవరం గ్రామం +ాా.ా స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు సుర.చిరంజీవి ఆధ్వర్యంలో గణేష్ చారిటబుల్ సోసైటీ ద్వారా 30 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ౧= హ్యూమన్ రైట్స్ యాంటీ కర్ప్షన్ అసోసియేషన్ ాూా= జిల్లా చైర్మన్ లకే రామకృష్ణ పిల్లలకు నోట్ బుక్స్ అందించడం జరిగింది. స్కూల్ లో టేబుల్ ఇతర సామాగ్రి అందిస్తామని గణేష్ చారిటబుల్ సోసైటీ ద్వారా ఏర్పాట్లు చేస్తాము తెలియజేయటం జరిగింది. మా ఎగువ కంటవరం గ్రామస్తులు పిల్లలు తల్లీ దండ్రులు, విద్యార్థులు గణేష్ చారిటబుల్ సోసైటీవారికి ధన్యవాదములు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో వార్డ్ నంబర్ రేగం మత్యలింగం, ౧తీ హ్యూమన్ రైట్స్ సభ్యులు మాధుల బాలకృష్ణ, సతీష్ మధు తదితరులు పాల్గొన్నారు

## మోటారు వాహనాల దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమం



**గాజువాక :పెన్ పవర్ ,జులై 18 :**నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఐపీఎస్, డీసీపీ క్రైమ్స్ లతా మాధురి ఐపీఎస్ , ఏసీపీ క్రైమ్స్ వెంకటరావు ఆదేశాల మేరకు, గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో మోటారు వాహనాల దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు .

గాజువాక రైల్వే ట్రాక్ సమీప ప్రాంతాలు, ఆటోనగర్ మరియు పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు చేపట్టడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందని , ద్విచక్ర వాహనాలు మరియు ఇతర మోటారు వాహనాల దొంగతనాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాహనాలను ఎల్లప్పుడూ సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయడం, స్టీరింగ , డిస్క్ లాక్స్ వినియోగించడం, వాహన తాళాలను వాహనంలోనే వదిలివేయకపోవడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా అత్యవసర సేవ 112కు సమాచారం అందించాలని సూచించారు.ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేసి, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజల అప్రమత్తతతోనే వాహన దొంగతనాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని సి ఐ జి . డి . బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక క్రైమ్ సిబ్బంది తులసి శేఖర్, రాంబాబు, విజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు పోలీసుల ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, నేరాల నివారణకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు..

## భగత్ సింగ్ నగర్‌లో ఇంటి స్లాబ్ కుప్పకూలి రేకు షెడ్డు ధ్వంసం

**జరిగిన ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు ఆస్తి నష్టం సంభవించింది**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జులై 18**:జీవీఎంసీ 13వ వార్డు పరిధి భగత్ సింగ్ నగర్‌లో గురువారం తెల్లవారుజామున ఒక ఇంటి స్లాబ్ అకస్మాత్తుగా కూలిపోయిన ఘటన కలకలం రేపింది.

స్థానికుల కథనం ప్రకారం, 120 గజాల స్థలంలో నిర్మించిన ఇంటిలో సగం భాగం 60 గజాల స్లాబ్, మరో సగం 60 గజాల రేకు షెడ్డు ఉంది. ఈ క్రమంలో సుమారు 20 గజాల మేర స్లాబ్ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ప్రక్కనే ఉన్న రేకు షెడ్డు కూడా పూర్తిగా ధ్వంసమైంది.

సమాచారం అందుకున్న వెంటనే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కెల్ల సత్యనారాయణ ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో మాట్లాడి, వి ఆర్ ఓ సచివాలయ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు మాట్లాడుతూ, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడం అదృష్టమని తెలిపారు. అయితే స్లాబ్ కూలిపోవడంతో ఇల్లు నివాసయోగ్యంగా లేదని, బాధిత కుటుంబం అందులో ఉండే పరిస్థితి లేదని పేర్కొన్నారు. స్లాబ్ కూలిన కారణంగా ఇంట్లోని గృహోపకరణాలు, ఇతర సామాగ్రి కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతం బాధిత కుటుంబానికి తాత్కాలిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు 5 వ సచివాలయం అడ్మిన్ శరణ్య.టౌన్ ప్లానింగ్ సెక్రటరీ శివాజీ, సంబంధిత అధికారులు తెలిపారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం జూలై 18 పెన్ పవర్.** గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల స్వర్ణాంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం. గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సురేష్ మాట్లాడుతూ,పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకుడా అంతే ముఖ్యమని విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ముఖ్యంగా ఆహారం తినేముందు సబ్బుతో కడగాలని సూచిస్తూ. పాఠశాల ఆవరణం చుట్టుప్రక్కల చెత్తను శుభ్రం చేసి విద్యార్థినిలతో చేతులు శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు,వసతి గృహం వార్డెన్ జయలక్ష్మి,పాల్గొన్నారు.

## ఆగస్టు 10--18 మధ్య తాండవ జలాశయం నుంచి ఖరీఫ్ నీటి విడుదల...

తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ...



**నాతవరం,పెన్ పవర్ జూలై 18:** ఖరీఫ్ సాగు అవసరాల దృష్ట్యా తాండవ జలాశయం నుంచి ఆగస్టు 10 నుంచి 18 తేదీల మధ్య నీటిని విడుదల చేయనున్నట్లు తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలిపారు. శనివారం తాండవ ప్రాజెక్టు కార్యాలయంలో కాకినాడ,అనకాపల్లి జిల్లాల సాగునీటి సంఘాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెజార్టీ సాగునీటి సంఘాల అధ్యక్షులు ఆగస్టు 10--18 మధ్య నీటిని విడుదల చేయాలని సూచించారని తెలిపారు. ఇంకా మెట్ట ప్రాంతాల్లో కొందరు రైతులు వరి నారు వేయకపోవడంతో వారి అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తాండవ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 380 అడుగులు కాగా,ప్రస్తుతం 375.1 అడుగుల నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కుడి,ఎడమ కాలువలకు రోజుకు 770 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తే సుమారు 70 రోజుల పాటు సాగునీరు అందించవచ్చని చెప్పారు. రానున్న రోజుల్లో వర్షాలు అనుకూలిస్తే ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో తాండవ ప్రాజెక్టుకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనుల కోసం రూ.1.70 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో అనకాపల్లి,కాకినాడ జిల్లాల పరిధిలోని కాలువల మరమ్మతులు, అక్విడక్టుల పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే రూ.4.90 లక్షలతో తాండవ డ్యాం వద్ద లైటింగ్ ఏర్పాటు,ప్లాంటేషన్ గేట్లకు పెయింటింగ్,స్పిల్‌వే గేట్ల సమీపంలోని జనరేటర్ గదికి మరమ్మతులు చేపడతామని తెలిపారు. నీటి విడుదలకు ముందే కుడి,ఎడమ కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తాండవ--నాతవరం రహదారి అభివృద్ధికి రూ.3.50 కోట్లు మంజూరయ్యాయని,ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రైతులు తాండవ సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించి ఖరీఫ్ పంటలను విజయవంతం చేసుకోవాలని కరక సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ డిఈ అనురాధ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ మేడపరెడ్డి జోగు బాబు,తాండవ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, గన్నవరం పిఏసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు,పారుపల్లి దాసు,తాండవ ప్రాజెక్ట్ ఏఈ శ్యామ్,ఆయకట్టు రైతులు,తాండవ జలాశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర భాగంగా బిఆర్ మార్కెట్‌లో బల్క్ వేస్ట్ జనరేటర్ల గుర్తింపు.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూలై 18:**ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల తాడేపల్లిగూడెం బీఆర్ మార్కెట్‌లో మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం యేసుబాబు ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా బల్క్ వేస్ట్ జనరేటర్ల గుర్తింపు చేపట్టారు. హోటళ్లు, రెస్టారెంట్లు, కల్యాణ మండపాలు, వాణిజ్య సముదాయాలను పరిశీలించి, ఎక్కువ వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థల వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఎం యేసుబాబు మాట్లాడుతూ వ్యర్థాలను వాటి ఉత్పత్తి స్థానంలోనే వేరుచేసి, కంపోస్ట్ లేదా రీసైక్లింగ్ చేసేలా బల్క్ వేస్ట్ జనరేటర్లకు అవగాహన కల్పించామని. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్యాలను సాధించేందుకు అందరూ సహకరించాలని కోరారు. అదే సమయంలో క్యాచ్ ది రైన్ క్యాంపెయిన్ కింద వర్షపు నీటిని ఒడిసిపట్టి సంరక్షించాలనే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ప్రమాణం చేశారు. వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రతి ఇంటిలో, ప్రతి సంస్థలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

"పరిశుభ్రతతో పాటు నీటి సంరక్షణ కూడా మన బాధ్యత. రెండింటిపై ప్రజల్లో అవగాహన పెంచాలి" అని కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలిపారు.




ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ భవానీ బాబు , మున్సిపల్ ఇంజనీర్ వెంకట రమణ ,మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది , సచివాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత






* చెత్త రహిత జిల్లాగా పోలవరాన్ని తీర్చిదిద్దాలి
* కలెక్టర్ కె.దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జూలై 18**: పోలవరం జిల్లాలోని ప్రతి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రంపచోడవరం అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కలెక్టర్ కె.దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే, శాసనసభ్యుల లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీతతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన కేంద్రాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాపారులు చెత్తను రోడ్లపై వేయకుండా ప్రతి ప్రాంతంలో చెత్తబుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రహదారులకు ఇరువైపులా ఎక్కడా చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తడి, పొడి చెత్తను వేరు చేసి, సేంద్రియ వ్యర్థాలతో ఎరువు తయారు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. పోలవరం జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, పాత ఇనుము, అట్టలు తదితర వ్యర్థాలను సేకరించడం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బహిరంగ మల, మూత్ర విసర్జనకు స్వస్తి పలికి ప్రతి ఇంట్లో, సామూహిక మరుగుదొడ్లను వినియోగించాలని పిలుపునిచ్చారు.ప్రధాన రహదారులపై చెత్త వేస్తున్న వ్యాపారులకు ముందుగా నోటీసులు జారీ చేసి, ఆ తరువాత జరిమానాలు విధించాలని ఆమె అధికారులకు సూచించారు.జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని అన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం అన్ని మండలాల్లో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య కార్మికులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా దుస్తులు, నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రధాన రహదారులపై పర్యటించి చీపుర్లు పట్టి రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, డీఎల్‌పీఓ రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ కె.బాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ హరిబాబు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, ఇన్‌స్పెక్టర్ టి.జి.ఎన్.ప్రసాద్, స్థానిక నాయకులు అడబాల బాపిరాజు, వై.నిరంజని దేవి, పండ చెల్లన్నదొర, పీఆర్పీ శ్రీను, అనంత మోహన్, బుద్ధ వెంకన్నబాబు, షేక్ చోటు, కారం సురేష్, నక్క శివరామకృష్ణ, లక్ష్మీ, సలాది బాపిరాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల బాలికల ఆశ్రమ పాఠశాలలో అడ్డతీగల సీఐ అవగాహన సదస్సు: బాలల భద్రత, సైబర్ నేరాలు పై ప్రత్యేక దృష్టి..






**అడ్డతీగల, పెన్ పవర్, జూలై 18;** అడ్డతీగల ఏపీటీడబ్ల్యూఏజీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఉదయం అడ్డతీగల సీఐ ఎం గజేంద్ర కుమార్, ఎస్ ఐ బి .వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించి, వారి వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని, విద్యార్థులకు సూచించారు.

అంతేకాకుండా, మహిళా భద్రత, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలీ అన్న విషయంపై వివరించారు. ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలువంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని వక్తలు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత మతి, ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన డా. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారులు







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 18:**డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వ్యవసాయ రంగంలో చేపడుతున్న అనుసరణ చర్యలను తెలుసుకునేందుకు శనివారం తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, సింగరాజుపాలెం గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎం. మాధవి, విస్తరణ సంచాలకులు డా. సీఎహ్. రూత్, పరిశోధన సంచాలకులు డా. ఎస్. సూర్యకుమారి పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం వ్యవసాయంపై చూపుతున్న ప్రభావాలు, వాటిని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన శాస్త్రీయ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వారు అవగాహన కల్పించారు.

పరిశీలనలో భాగంగా మిశ్రమ వ్యవసాయ విధానం ద్వారా రైతులు వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గోల్డెన్ లిట్టర్ వినియోగం, నేల సారవంతత పెంపు, తేమ సంరక్షణ, సూక్ష్మజీవుల వృద్ధికి దోహదపడే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు.

అదేవిధంగా డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగు విధానాన్ని పరిశీలించి, విత్తన వ్యయం, శ్రమ వ్యయం తగ్గడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు. రైతులకు అందజేసిన కిట్ల వినియోగం, వాటి ప్రయోజనాలను కూడా సమీక్షించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారి మరియు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు వాతావరణ సూచనలను అనుసరిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని అధికారులు సూచించారు.

## వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల అనుసంధాన వేదికే 'జగన్ 2.0 సూపర్ యాప్'






* జగన్ 2.0 సూపర్ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోండి.
* పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వడ్డీ రఘురామ్ నాయుడు
* పార్టీ శ్రేణులతో కలసి 'జగన్ 2.0 సూపర్ యాప్ ' ఆవిష్కరణ..

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 18;** వైయస్సార్ సీపీ నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య అనుసంధాన వేదికనే "జగన్ 2.0 సూపర్ యాప్" అని తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అధ్యక్షులు వడ్డీ రఘురామ్ నాయుడు పేర్కొన్నారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జగన్ 2.0 సూపర్ యాప్ ను పార్టీ శ్రేణులతో కలసి వడ్డీ రఘురామ్ నాయుడు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ నాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైయస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ అణచివేసే ధోరణిలో వ్యవహరిస్తోందన్నారు. కూటమి కుట్రలను తిప్పికొడుతూ వైయస్సార్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు మధ్య అనుసంధానంగా ఉండాలనే సదుద్దేశంతో "జగన్ 2.0 సూపర్ యాప్" ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న దురాగతాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ జగన్ 2.0 సూపర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ కనక మహాలక్ష్మి ఆలయంకు గట్టిం విరాళం..





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్ జూలై 18:**ఆలయాల కు దాతల ప్రోత్సాహం అవసరం అని పాస్ట్ గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు

సత్యవతి నగర్ లోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద కైండ్ నెస్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ తిరుమల్ల సూరిబాబు అధ్యక్షతన ప్రత్యేక పూజలు జరిగాయి ఆలయకమిటీ చైర్మన్ డైమండ్స్ సెక్రటరీ లయన్ కాళ్ళ గోపి కృష్ణ కమిటీ సభ్యులు అమ్మవారి విశిష్టత తెలియచేస్తూ ఆలయ సంప్రదాయం తో సత్కరించి తీర్ద ప్రసాదాలు అందించారు .. ఈ సందర్బంగా గట్టిం మాణిక్యాలరావు సరోజినీ దంపతులకు అమ్మవారికి ఆషాడం సారి చీర పసుపు కుంకుమలు అందించిన ఆలయం అభివృద్ధి కి రు 25000/ నగదు విరాళం అందించారు.. ఈసందర్బంగా గట్టిం మాణిక్యాల రావు మాట్లాడుతూ అమ్మవారి విశిష్ట త పురప్రజలు నమ్మకం అని అందరికి అమ్మవారి దీవెనలు అందలని రైతులకు వర్షం చాలా అవసరశీ అని అ మ్మవారి అనుగ్రహం తో వర్షాలు సం వృద్దిగా పడాలని ప్రార్ధించారు రీజియన్ ఛైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులు స్కంద షష్ఠి ఐన ఈ రోజున లయన్ గట్టిం మాణిక్యాల రావు గారి కుటుంబం ఆలయ అభివృద్ధి కి సహకారం అమ్మవార్కి ఆషాడం సందర్బంగా వర్షం కోసం అమ్మవారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు స్ఫూర్తి దాయకం అని పూజల్లో పాల్గొన్న గట్టిం నవీన్ సింధు.. గట్టిం ప్రవీణ్ కృష్ణ భవాని దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ. సభ్యులు యస్ వి. రంగారావు మురళీ. ఎరుబండి సతీష్. జనసేన నేత రమేష్. కైండ్ నెస్ సభ్యులు లయన్స్ అల్లుశ్రీనివాస్ బాలాజీ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీస్వామివారి నిత్యాన్నదానానికి రూ.1 లక్ష విరాళం

**పెన్ పవర్, ద్వారకాతిరుమల, జూలై 18:**ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన వి. అంజనాదేవి కుటుంబ సభ్యులు రూ.1 లక్ష విరాళాన్ని శనివారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో ఎం. దుర్గారావు విరాళాన్ని స్వీకరించి, దాతలకు విరాళం బాండ్‌ను అందజేశారు. శ్రీస్వామివారి నిత్యాన్నదాన పథకానికి అందించిన ఈ విరాళానికి ఆలయ అధికారులు దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com